శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వైభవోపేతంగా మూడవరోజు కార్తీకలక్ష దీపోత్సవాలు



**నెల్లూరు,డిసెంబరు3 ప్రభాతవార్త-విద్య** జిల్లా వైకాపా అధ్యక్షులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, కమిటీ సభ్యుల ఆధ్వర్వ ంలో గత మూడు రోజుల నుండి నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో జరుగుతున్న కార్తీకలక్ష దీపోత్సవాలు కార్యక్రమం ఆదివారం వైభవోపేతంగా సాగింది. తొలుత విఆర్‌సి మైదానానికి చేరుకున్న వైమిరెడ్డి దంపతులకు అర్చక స్వాములు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండపం వద్ద ఉన్న యాగశాలలో విశేష చండీయాగం నిర్వహించారు. 501 మంది దంపతులతో కలిసి వేమిరెడ్డి దంపతులు వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. జోరు వానను కూడా లెక్కచేయకుండా భక్తులు విశేషంగా తరలి రావటంతో మైదానం నిండిపోయింది. అర్చకస్వాములు వేదమంత్రోచ్చరణతో మైదానం మారుమోయిపోయింది. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించి తరించారు.అనంతరం భక్తులకు విపీఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆర్‌డిఒ



**ఆత్మకూరు,డిసెంబర్3,ప్రభాతవార్త** :రెండురోజు లపాటు జిల్లాలో భారీ తుఫాన్ ప్రభావం ఉం టుందన్న వాతావరణ శాఖ సమాచారంతో లో తట్టు ప్రాంతాలల్లో వర్షంతో ఇబ్బంది పడే ప్రాం తాల్లో వర్షంతో ఇబ్బంది పడే ప్రాంతాల్లో నివ సించే వారిని అప్రమత్తం చేసేందుకు ఆత్మకూరు పట్టణంలోని మోడల్ ఎస్టీకాలనీ, , సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్టీ కాలనీ, వెంకట్రావుపల్లి ఎస్టీకాలనీలను ఆర్‌డిఒ కె.మ ధులత ఆదివారం పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆమె అక్కడ ప్రజలతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, ట్రాన్స్‌కో ఎఇ మన్మధరావ్, మున్సిపల్ ఇన్‌చార్జ్ మేనేజర్ ఖాసిం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో రైతన్నలు కుదేలు



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో డెల్టా ప్రాంతాలైన కోవూరు మండలంలో ఇటీవల కాలంలో వరినాట్లు వేసిన రైతులు పూర్తిగా ఇబ్బందులకు గురయ్యారు. వరినాట్లు వేసిన వందలాది ఎకరాలు ప్రస్తుతం పూర్తిగా నీట మునిగి ఉన్నాయి. అదేవిధంగా పలు కాలనీల్లో సిమెంట్ రోడ్లపై నీరు ప్రవహించి పాదచారులకు సైతం ఇబ్బందులు కలిగించాయి. ఈ అకాల వర్షం కారణంగా వందేళ్ల క్రితం కట్టిన తహసీల్దార్, ట్రెజరీ, పోలీస్‌స్టేషన్ కార్యాలయాలు వర్షంతో తడుస్తున్నాయి. ఆదివారం అయినా వర్షం కారణంగా జనసంచారం లేక రోడ్లు బోసిపోయాయి.ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికే మండలంలోని పలు కాలనీల రహదారులు పాదచారులు సైతం నడవలేని విధంగా మారాయి. కొత్తూరు రోడ్డు, ఎన్ఎస్ఆర్ కాలనీ, పీఆర్ కాలనీ , తదితర ప్రాంతాల్లోని పాఠశాలల ముందు వర్షపు నీరు చేరి విద్యార్థులు నడిచి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు సైతం పొంగి ప్రవహించి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేసింది. నార్లు పోసిన రైతులు ఈ వర్షం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలీలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. వివిధ డివిజన్లలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి పర్యటించి అక్కడి బిఎల్‌ఏ, బిఎల్‌ఓలు, సంబంధిత టీడీపీ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడారు. ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా చేయాలని వారికి సూచించారు. రాబోయే ఎన్నికల్లో నగరం నుంచి భారీ మెజార్టీతో పొంగూరు నారాయణ గెలవాలంటే ఈ వెరిఫికేషనే దానికి పునాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ పాల్గొన్నారు.

## కనిగిరి రిజర్వాయర్‌కి చేరుతున్న వరద నీరు



**బుచ్చి డిసెంబర్ 3 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభా వంతో కురుస్తున్న వర్షాలకు కనిగిరి రిజర్వాయర్‌కి వరదనీరు వచ్చి చేరుతోంది. ఇరిగేషన్ డిఇ మదు, ఇరిగేషన్ ఏఇ వినయ్‌కుమార్ కనిగిరి రిజర్వా యర్ నీటి మట్టం పరిశీలించారు. రిజర్వాయర్ లో ఎవ్వరు దిగరాదని ఆదిశగా లస్కర్లు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. కనిగిరి రిజర్వాయర్‌కి 250 క్యూసిక్కులు వరదనీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇస్కపల్లి తీర ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**అల్లూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావం వల్ల నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు, గాలులు వీస్తున్నందున సముద్ర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆదివారం జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ అల్లూరు మండలం ఇస్కపల్లి తీర ప్రాంత ప్రజలకు తెలియజేశారు. సముద్ర తీర ప్రాంతమైన ఇస్కపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదివారం పర్యటించారు. మత్స్యకారులకు ధైర్యం చెప్పారు. భారీ వర్షం, గాలులు వీస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతానికి, తుఫాన్ షెల్టర్లకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. అధికారులందరూ అందుబాటులో వుండి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. తీర ప్రాంతంలో వున్న 9 మండలాల తహశీల్దార్లు, అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు. కలెక్టర్ వెంట మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మలపెంట సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ ముందస్తు చర్యల్లో భాగంగా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్ర తీర ప్రాంతంలో ఆదివారం జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, అడిషినల్ ఎస్పీ చౌడేశ్వరిదేవిలు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మత్స్యకారుల్ని, ప్రజల్ని అప్రమత్తంగా వుండాలని తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తుఫాన్ షెల్టర్లలో తలదాచుకుంటున్న తుమ్మలపెంట, చెన్నాయపాళెం తీర ప్రాంత వాసుల యోగక్షేమాలను తెలుసుకొని అన్ని అందుతున్నాయా లేదా అని వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల వారిని ఎత్తైన ప్రదేశాలకు, తుఫాన్ షెల్టర్లకు తరలించడం జరిగిందన్నారు. తుఫాన్ షెల్టర్లలో వున్న వారికి ఆహారం అందజేస్తారని తెలిపారు. మత్స్యకారులు ఎవరూ కూడా అధికారులు చెప్పేంత వరకు వేటకువెళ్లరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి తహశీల్దార్ కె.మాధవరెడ్డి, కావలి రూరల్ సిఐ రాజేష్, రూరల్ ఎస్ఐ సుమన్, అధికారులు, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రాంతాలకు రావాలి



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** పెన్నానది పరివాహక లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అధికారులకు సహకరించి సురక్షిత ప్రాంతాలకు రావాలని తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు పేర్కొన్నారు. ఆదివారం కోవూరు మండలం, వేగూరు, పోతిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వీరు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులకు సహకరించి తాము ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాలకు రావాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే పలు పాఠశాలల భవనాలు, కమ్యూనిటీ హాల్‌లు సిద్ధం చేసినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు , తదితరులు ఉన్నారు. మండలంలోని పడుగుపాడు , చంద్రమౌళినగర్ తదితర ప్రాంతాల్లో ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ పద్మజతో పాటు కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ కూడా పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి సమీపంలో గుంట పడిన ప్రాంతాన్ని కూడా అధికారులు పరిశీలించి మరమ్మతులు నిమిత్తం నేషనల్ హైవే అధికారులకు సమాచారం అందించారు. అదేవిధంగా పోతిరెడ్డిపాలెం ప్రాంతంలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను కూడా అధికారులు అప్రమత్తం చేశారు.

# మత్స్యకారులు ఎవరు చేపలవేటకు వెళ్లొద్దు



**ముత్తుకూరు,డిసెంబర్3,ప్రభాతవార్త** మీచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తు న్నాయి .వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి నుండి భారీ వర్షాలతో పాటు గాలులు వీచే ప్రమాదం ఉందని,అంచనాల ప్రకారం తుఫాను ప్రభావంతో 100-120 కిలీ మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున మండల ప్రజలకు సూచనలు చేశారు.తప్పనిసరి పనైతే తప్ప ప్రమాణాలు వాయిదా వేసుకొండి,పిడుగులు పడటం,చెట్టు కొమ్మలు విరిగి పడే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండా లన్నారు.పూరి గుడిసెల్లో నివాసం ఉండే ప్రజలు పునరావా కేంద్రాలకు తరలించడానికి పోలీసులు,అధికారులు సహకరించాలన్నారు.రొయ్యల గుంటల వద్ద కాపలాఉండేవారు అక్కడ నుండి సురక్షిత ప్రాంతాలు వెళ్లాలి.తీరప్రాంత గ్రామాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు,తీరంలో వలలు,బోట్లను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి,సర్వేపల్లి చెరువుకు వస్తున్న వరద ఉత్పతి దృష్ట్యా ప్రస్తుతం 4గేట్లు ఎత్తి నక్కల కాలువకి నీటిని విడుదల చేస్తున్నారు.నక్కల కాలువ పరివాహక ప్రాంతాలైన పొట్టెంపాడు,పోలంరాజు గుంట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ ప్రాంతాల్లో ఉన్న రొయ్యల గుంటల యజమానులు వారివద్ద ఉన్న కాపాలా దారుల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏదైనా ముత్తుకూరు పోలీసులు మీకు అందుబాటులో ఉంటారు. 9440796322 నెంబర్‌కు ఫోన్ చేయాలని వారికి సూచించారు.

# నేడు మహారుద్రహోమం



**బుచ్చి డిసెంబర్ 3 ప్రభాతవార్త** కార్తిక మాసం పురస్కరించుకొని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో సోమవారం మహారుద్రహోమం జరగనున్నట్లు మున్సిఫల్ చైర్ పర్సన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఈ హోమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి బెంగుళూరుకి చెందిన సూరపునేని శుభకర్,హేమమాలిని వ్యవహరించనున్నట్లు చెప్పారు.మహారుద్రహోమం పరమేశ్వరుడికి ఎంతో ప్రీతిపాత్రమైనదనివారు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పా ల్గోని ఈహోమంలో పాల్గోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి కృపకు పాత్రలుకావాలని పిలువు నిచ్చారు.ఈ కార్యక్రమాన్ని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణ, ఆలయ ప్రధానార్చకులు గంగా ప్రసాద్‌స్వామి, శశిస్వామి,గిరిస్వామి,సతీష్‌స్వామి మహారుద్రహోమానికి కమీటిగా ఏర్పడి చేస్తున్నట్లు తెలిపారు.

# మిచౌంగ్ తుఫాన్‌కు సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు...అప్రమత్తమైన అధికారులు



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారడంతో కావలి రూరల్ మండలంలోని తీర ప్రాంతాలైన తుమ్మలపెంట, ఒట్టూరు, కొత్తసత్రం, చెన్నాయపాలెం తదితర ప్రాంతాలలో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం దాదాపు 20 మీటర్లు ముందుకు వచ్చింది. అలలు పెద్దఎత్తున ఎగిసిపడుతుండటంతో అధికారులు ఎవరిని కూడా సముద్రం వైపు రానీయకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం, మెరైన్ పోలీసులు దగ్గరుండి ముంపు ప్రాంత వాసులను ఎత్తైన ప్రదేశాలకు కానీ తుఫాన్ షెల్టర్లకు వెళ్లాలని ఆదేశించారు. మత్స్యకారులు ఎవరు కూడా సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ఈ తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా సంబంధిత అధికారులను ఎటువంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఎవరు కూడా సెలవులు పెట్టకుండా అప్రమత్తంగా వుండి తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్దంగా వున్నారని ప్రజలు కూడా సహకరించాలని అధికారులు కోరారు. మత్స్యకారులు తమ బోట్లను, వలలను ఎత్తైన ప్రదేశాలకు తరలించి భద్రపర్చుకుంటున్నారు. ఈ తుఫాన్ తీరం దాటినా కూడా రెండు, మూడు రోజులు భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు వున్నాయని అప్రమత్తంగా వుండాలని అధికారులు కోరారు. భారీ వర్షాల వల్ల చెరువులకు ఎటువంటి నష్టం జరగకుండా, గండ్లు పడకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖ సిబ్బందిని ఆదేశించారు. తుమ్మలపెంట సముద్ర తీర ప్రాంతాన్ని కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ సుమన్‌లు పరిశీలించి ప్రజలకు, మత్స్యకారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు.

# నెల్లూరు వర్షాలు దృశ్యాలు మాలిక

ఫోటోలు నందా మాల్యాద్రి






























## జోరు వర్షంలో అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**కావలి, డిసెంబరు 3 ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణంలోని జిడి కాంప్లెక్స్ ఎదురుగా వున్న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జోరు వర్షంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి.రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చింతాల వెంకట్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జైత్ర యాత్ర కర్ణాటక రాష్ట్రంలో ప్రారంభమై నేడు తెలంగాణా రాష్ట్రంలో కొనసాగి రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా విజయం సాధించడం ఖాయమని తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ముఖ్యకారకుడైన రేవంత్‌రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నే కాకుండా భారతదేశం మొత్తానికి తెలంగాణా రాష్ట్ర ఫలితాలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయన్నారు.ఛతీస్‌ఘడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి రావాల్సి వుందని కానీ ఏ కారణం వల్లనో రాకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలవడం సంతోషంగా వుందన్నారు. కాంగ్రెస్ పార్టీని భుజస్కందాలపై వేసుకున్న రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.ఈ నెల 9వ తేది రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి నెల్లూరు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్ళడం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆంటోనిరాజ్, కావలి మండల అధ్యక్షులు కరుణాకర్, కావలి పట్టణ అధ్యక్షులు అనుమాలశెట్టి వాసు, బోగోలు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, అల్లూరు మండల అధ్యక్షులు సాయికుమార్. బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దానంబాబు,కుంతూరు శ్రీనివాసులు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో విద్యుత్‌కు మరమ్మతులు

**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఈ భారీ వర్షాలు , ఈదురు గాలులు కారణంగా 33/11 కేవీ విద్యుత్ వైర్లు తెగపడి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. మండలంలోని పలు ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కోవూరు ట్రాన్స్‌కో డీఈ సతీష్ , ఏఈలు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన వర్షంలో సైతం మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో నాలుగుగంటల పాటు విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు 6 గంటల లోపు విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు ట్రాన్స్‌కో చర్యలు చేపట్టింది.



## నీట మునిగిన పొలాలను పరిశీలించిన అధికారులు



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 10 గ్రామాల్లో ఈ సీజన్‌కు గానూ 2700 ఎకరాల్లో వరినాట్లు వేశారు. ఎక్కువ భాగం బీపీటీ 5204 రకం, కేఎన్ఎం 1638, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు నారుమడుల దశలో ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు నాట్లు వేసిన పొలాలు , నారుమడులు కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగి ఉన్నాయి. ఈ మేరకు ఆదివారం మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు నీట మునిగిన నారుమడులు, వరినాట్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ముదురు నారుమడులకు నీటిని తీసివేసిన తర్వాత ప్రతి 5 సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా, ఒక కిలో పొటాష్‌ను కలిపి చల్లుకోవాలన్నారు. దీంతో పాటు పంటపై ఒక గ్రాము కార్బండిసమ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వరినాట్లు వేసిన పొలాల్లో నీటిని తీసిన పిదప ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోలు పొటాష్‌ను చల్లుకోవాలన్నారు. దీని వలన వరద తాకిడికి దెబ్బతిన్న పైరు నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పైరు కాస్త నిలదొక్కుకున్న తర్వాత ఒక గ్రాము కార్బండిసమ్ ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకుంటే పైరుపై ఆశించే తెగుళ్ల తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నారాయణ, చైతన్య, రైతులు ఉన్నారు.

## క్షయ వ్యాధిని సులువుగా నివారించుకోవచ్చు



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** డాట్స్ ప్రత్యేక్ష పర్యవేక్షణ ద్వారా క్రమం తప్పకుండా మందులు వాడుకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్‌లు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ పరిధిలోని క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి బలవర్ధకమైన మందులు, మాత్రలు అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరికైనా ఊపిరి సలపకుండా దగునగ ఉంటే వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ల పరీక్షను చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కె. నరసమ్మ, టీవో ఎస్కే దిలీప్, ఎంపీహెచ్ఏ రమణ, ఆశా వాలంటీర్లు ఉన్నారు.

## ఆలయ శంకుస్థాపనలో గ్రామ సర్పంచ్

కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త : కోవూరు మండలం మోడేగుంట దళితవాడలో నిర్మించనున్న శ్రీ మాతాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డిలు కలిసి శంకుస్థాపనకు సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆస్పత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన వలంటీర్

కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన షేక్ అనీఫ్ గత నెల రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆ గ్రామానికి చెందిన వలంటీర్ పెంచలయ్య వర్షం సైతం లెక్కచేయకుండా ఆస్పత్రికి వెళ్లి అనీఫ్‌కు వృద్ధాప్య పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్యను మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పరిశోధనా గ్రంథం



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల సీఎస్ఈ విభాగం అధ్యాపక బృందం సంయుక్తంగా కృత్రిమ మేధా అంశంపై సాంకేతిక పరిశోధనా గ్రంథాన్ని వెలువరించినట్లు కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రిన్సిపుల్స్ ఆఫ్ అప్లికేషన్ అనే సాంకేతిక అంశంపై ఒక సిద్దాంత గ్రంథాన్ని ప్రముఖ ప్రచురణ సంస్థ ప్రైమ్ ఇంటెర్నేషనల్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ముద్రణా మరియు విడుదల చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్రకుమార్, సివిల్ విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణచ, సీఎస్ఈ విభాగాధిపతి వి. గాయత్రిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ కృత్రిమ మేధా ఆవిష్కరణకు చొరవ చూపారన్నారు. ఈ సందర్భంగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఓటర్ పరిశీలన కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించాలి

**నెల్లూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** ప్రత్యేక ఓటర్ పరిశీలన కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ కలెక్టర్ హరినారాయణకి ఆదివారం లేఖ రాసినట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 2, 3 తారీఖుల్లో మిచౌంగ్ తుఫాను కారణంగా ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ పరిశీలన కార్యక్రమంలో భారీవర్షాల కారణంగా ఎంతోమంది ఓటర్లు అందులో పాల్గొనలేకపోయారన్నారు. ఓటరద్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈనెల దాదాపు ఉదయం 11గంటల నుండేఉ తీవ్రవర్షాలతో బూత్‌లెవల్ అధికారులు రాలేకపోయారని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్ళి ఆ కార్యక్రమాన్ని డిసెంబర్ 7వ తారీఖు తరువాత మరోసారి నిర్వహించాలని అందులో కోరినట్లు తెలిపారు.

## బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సంబరాలు




**నెల్లూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** ఆదివారం దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీ చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఘనవిజయం సాధించిన తరుణంలో నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికిఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదేతరహాలో తమపార్టీ హవా సాగిస్తూ, రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయకుమార్, యర్రబోలు రాజేష్, యశ్వంత్‌సింగ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలు చేపట్టిన తహశీల్దార్



వరికుంటపాడు,డిసెంబర్ 3,ప్రభాతవార్త : తుఫాన్ ప్రభావంతో మండలంలో కొన్ని కాలనీల్లో సమస్యలు తలెత్తె అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ సూచిన మేరకు తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున తన సిబ్బందితో కలిసి ముందస్తు చర్యలు చేపట్టారు.ఆదివారం మండలంలోని గొల్లపల్లి ఎస్టీ కాలనీ,గణేశ్వరపురం గిరిజన కాలనీలను సందర్శించి,ప్రజలతో మమేకమై ఏమై నా సమస్యలు ఉన్నాయనీ అడిగి తెలుసుకు న్నారు.అలాగే వారికి తుఫాన్ ప్రభావంతో ఇళ్లల్లోకి నీరు చేరే అవకాశం ఉందా అని అడిగి తెలుసుకొని,వారికి ధైర్యం చెప్పారు.ఆ రెండుకాలనీల కు విఆర్ఎలను అనుసంధానం చేసి,దగ్గరలోని పాఠశాల భవనం లోకి ప్రజలకుషెల్టర్ కల్పించేలా చర్యలు తీసుకున్నారు.ఏ అవసరం వచ్చిన తాము అందుబాటులో ఉంటామనీ,ప్రజలెవ్వరు దిగులుచెందవద్దని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అత్యవసర సేవలకోసం అన్ని వేళల తనకు ఫోన్ చేయాలని,అలాగే తహశీల్ధార్ కార్యాలయం లో కంట్రోల్‌రూమ్ ను కూడా ఏర్పాటు చేసినట్లు తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమములో విఆర్ఓ నరసింహ,విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లోని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



ఉదయగిరి,డిసెంబర్3,ప్రభాతవార్త ఉదయగిరం మండలంలోని గండిపాలెం గ్రామంలో గల బాలుర గురుకుల పాఠశాలను ఎంఈవో మస్తాన్‌వలీతో కలిసి ఉదయగిరి మండల తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు.నెల్లూరుజిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రాబోయే 24గంటల్లో భారీ వర్షాలు ఉన్నందున హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు.గురుకుల పాఠశాలలో గల భోజనశాల,తరగతిగదులు,సమావేశ గదులు,మరుగుదొడ్లు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తుల్లో ఉన్న భోజనశాలలోకి విద్యార్థులు ఎవ్వరినీ వెళ్లనివ్వకుండా చూసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు.మండల కేంద్రంలో తుఫాన్ ప్రభావం వల్ల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అధికారులందరూ 24గంటలు అందుబాటులో ఉంటున్నారని ప్రజలెవ్వరూ భయపడాల్సిన పనిలేదని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పుష్పరాజ్,విఆర్వో బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుతో రామిరెడ్డి కృష్ణారెడ్డి సంబరాలు



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదివారం కావలి పట్టణం పాతవూరులో ఆంధ్రప్రదేశ్ రేవంత్‌రెడ్డి అభిమాన సంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం రామిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇటీవల కళుగోళమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతున్నారని తెలిపారు. గతంలో కూడా పాతవూరు నుండి టిడిపి అధికారంలోకి రావాలని కావలి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు ఆధ్వర్యంలో కళుగోళమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. తల్లి ఆశీస్సులతో ఆనాడు టిడిపి అధికారం చేపట్టిందని గుర్తు చేశారు. మరలా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కళుగోళమ్మ తల్లికి మొక్కుకోవడం జరిగిందని తల్లి ఆశీస్సులతో ఆయన ముఖ్యమంత్రిగా గద్దెనెక్కారని తెలిపారు. తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడుగా రేవంత్‌రెడ్డి కావాలని అమ్మవారిని మొక్కుకుంటే ఆయన ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించారన్నారు. కళుగోళమ్మ తల్లి ఆశీస్సులతో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో రేవంత్‌రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వాకా శ్రీనివాసులురెడ్డి, జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివి నరేంద్ర చౌదరి, కాంగ్రెస్ నాయకులు కుంతూరు శ్రీనివాసులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండండి



**బిట్రగుంట, డిసెంబరు 3 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ వల్ల తీర ప్రాంతాలలో ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావులు ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు విస్తృతంగా పర్యటించారు. 8 మత్స్యకార తీర ప్రాంతాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. తుఫాన్ తీవ్రంగా వుంటుందని తీరం దాటే సమయంలో గాలులు ఎక్కువగా వుంటాయని అందువల్ల మత్స్యకారులు మూడు రోజుల పాటు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తీర ప్రాంతంలో నియమించిన ప్రత్యేక అధికారులు ఎప్పకప్పుడు మండలంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని ఆదేశించారు. పల్లపు ప్రాంతాలు భారీ వర్షాల వల్ల ముంపుకు గురైతే వారిని సురక్షిత ప్రాంతాలకు ప్రాణహాని జరగకుండా తరలించే విధంగా పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు మండల కేంద్రంలోనే అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వీటిని ఎవరు ఉల్లంఘించినా చర్యలు వుంటాయని హెచ్చరించారు. ఇలా వుండగా తుఫాన్ తీవ్రత వల్ల తీర ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. భారీ ఎత్తున అలలు ఎగిసిపడుతూ సముద్రం ముందుకొచ్చి పలు చోట్ల కోతకు గురవుతుంది. తుఫాన్ వల్ల దక్షిణ మధ్య రైల్వే పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసింది. ఎక్కడైనా రైళ్ల పరుగుకు అంతరాయం కలిగితే ఆయా రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీరు, ఆహారం అందించే విధంగా రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. రైల్వే లైన్లు దెబ్బతింటే యుద్ధప్రాతిపదికపై మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వుండేందుకు సిబ్బంది అందుబాటులో వుండాలని రైల్వే శాఖ ఆదేశాలు ఇచ్చింది.

## అవసరమైతేనే ప్రజలు బయటకు రండి




సంగం డిసెంబర్ 3 ప్రభాతవార్త తుపాన్ హెచ్చరికల నేపద్యంలో ప్రజలు అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని తహసిల్దారు నాగరాజు సూచించారు.బ్యారేజి, సంగం ఆనకట్టను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు అవసరమైతనే ఇండ్లలో నుండి బయటకు రావాలని ఆయన సూచిం చారు. స్వాములు నదిలోకి వెళ్లి స్నానాలు చేయవద్దని హెచ్చరించారు. పశువుల కాపారులు ఈనెల 5 వ తేది వరకు పశువులను నదిలోకి తీసుకొని వెళ్ళ వద్దని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## వీర్లగుడిపాడును పరిశీలించిన తహసిల్దారు

**సంగం డిసెంబర్ 3 ప్రభాతవార్త** సంగం మండలంలోని వీర్లగుడిపాడును తహసిల్దారు నాగరాజు పరిశీ లించారు. లోతట్టు ప్రాంతమైన వీర్లగుడిపాడులోని ప్రజలతో ఆయన మాటాడారు. తుఫాన్ కారణంగా పెన్నా నదికి వరద వచ్చే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవ్వరు పెన్నానదిలో దిగరాదని చెప్పారు.అలాగే స్వాములు కూడా తుపాన్ తగ్గేవరకు నది స్నానాలు చేయవద్దని చెప్పారు. గ్రామంలో ఏ చిన్న ఇబ్బంది జరిగినా వెంటనే తమ సిబ్బందికి తెలియజేయాలని చెప్పారు.



## రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు




ఉదయగిరి,డిసెంబర్3,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్‌రెడ్డి పత్రికా సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయానికి గుర్తుగా ఇక్కడ విజయ యాత్ర కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిగుడు రుద్రరాజు ఆదేశాల మేరకు నెల్లూరుజిల్లా ప్రసిడెంట్ చేవూరు దేవకుమార్‌రెడ్డి సూచనల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని బడుగు,బలహీన వర్గాల ప్రభుత్వం పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని త్యాగాలకు వెరవకుండా పదవులను,ప్రాణాలను సైతం పక్కనపెట్టి దేశ అభివృద్ధి కోసం పాటుపడిన శ్రీమతి ఇందిరాగాంధీ కుటుంబపై దేశ ప్రజలకు అపార నమ్మకం ఉందని తెలిపారు.శ్రీమతి సోనియాగాంధీ ఆదేశాల మేరకు ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్ర ఫలితంగా దక్షణాధి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవంతో దూసుకెళ్తుందని తెలిపారు.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజారిటీ చూస్తుంటే రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు.ఇప్పుడున్న పార్టీలలో ప్రతి పార్టీకి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీఅని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.అనంతరం ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభిమానులు పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరువాన, చలిగాలులు



**సంగం డిసెంబర్ 3 ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావంతో సంగం మండలంలో జోరువాన,చలిగాలులతో ప్రజలు హడలిపోతున్నారు. తుపాన్ ప్రభావంతో ప్రజలు ఇండ్లకే పరిమితమైయ్యారు.సంగంలో వీదులన్ని నిర్మాణుషంగా కనిపించాయి. రోడ్లన్ని జలమయమైయ్యాయి.తుఫాన్ కారణంగా మండలంలో చలిగాలు ప్రధానంగా ప్రజల్ని హడలెత్తించాయి.

## అత్యవసరమైనా.. రెవెన్యూ అధికారులు ఆలస్యమే..?



**సైదాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త** ఓ వైపు మిచాంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికి.. ఆయన ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ సైదాపురం రెవెన్యూ అధికారులు వ్యవహారిస్తున్నారు. జిల్లాలో తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, పెను గాలులు వీస్తాయని, తుఫాన్ తగ్గే వరకు డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూరిళ్లు, గుడిసెలు ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికి మండల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే రెవెన్యూ అధికారులు ఆయన మాటను కూడా లెక్కచేయకుండా ఆదివారం ఉదయం 8గంటల నుండి అందుబాటులో ఉండాల్సినప్పటికీ మధ్యాహ్నం 3గం టలు దాటినా రెవెన్యూ అధికారులు కార్యాలయాలకు రాకపోవడంతో పలు విమర్శలు వినిపించాయి. నా మమాత్రంగా కార్యాలయం తలుపులు తీసి ఓ ఇద్దరిని క్రిందిస్థాయి సిబ్బందిని కార్యాలయంలో ఉంచి విధు లకు దుమ్మా కొట్టే ప్రయత్నం చేయడంతో స్థానిక విలేకర్లు జిల్లా అధికారులకు సమాచారం అందించగా.. దీంతో జిల్లా అధికారులు రెవెన్యూ అధికారులను గట్టిగా మందలించడంతో వారు హుటాహుటీన మ ధ్యాహ్నం 3గంటలకు కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఓ పక్క జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు.. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని, వర్షాలు లెక్కచేయకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాలు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన అధికారులు అత్యవసర సమయంలో కూడా విధులకు సరిగ్గా హాజరు కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు స్పందించి తుఫాన్ నేపథ్యంలో ప్రత్యేక చొరువ చూపి మండల అధికారులు విధుల్లో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సైదాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపురం ఎస్సై చల్లా వాసు తెలిపారు. వరద తీవ్ర తగా ఉన్నందున మండలంలో ప్రమాదకరంగా ఉన్న వాగులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కార ణంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదంగా ఉన్న వాగులు, వంకలు దగ్గర పాటించాలని, ఎటు వంటి ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తమకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు.

## ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి




**సైదాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త** తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉన్నందున భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని జోగిపల్లి, చాగనం, వేములచేడు, అనంతమడుగు గ్రామాల్లో గుడిసెలు, లోతట్టు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉన్నందున భారీ వర్షాలు, గాలులు వలన ప్రజలకు ఎటువంటి హానీ జరగకుండా ముందస్తు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ వారికి కావాల్సిన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జోగిపల్లి గ్రామంలో పూరిగుడిసెలో నివాసముంటున్న ఐదు కుటుంబాలను ఆ ప్రాంతం నుండి సురక్షితమైన ప్రాథమిక పాఠశాలకు తరలించి వారికి కావాల్సిన వసతులను కల్పించామని తెలిపారు.

## ఓటర్ల జాబితాలో మార్పుల పై అలసత్వం వద్దు



**వరికుంటపాడు,డిసెంబర్ 3,ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా బిఎల్‌వోలు మార్పులు,చేర్పులు చేపట్టాలని తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు.ఓటర్ల కోసం ఆదివారం నిర్వహించిన ప్రత్యేక క్యాంపులో భాగంగా విరువూరు,పాపన్నగారిపల్లి,గొల్లపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి,బిఎల్‌వో లకు తగిన సలహాలు అందజేశారు.అలాగే గొల్లపల్లి గ్రామంలోని ఓటర్ల లిస్ట్‌లో ఉన్న మరణించిన వారిని వివరాలను తహశీల్ధార్ స్వయంగా ఆయా ఇళ్ళ వద్దకు వెళ్ళి విచారణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటర్ల లిస్ట్‌లను పరిశీలించుకొని ఓటు ఉన్నదో చూసుకొవాలని,లిస్ట్‌లలో మార్పులు అవసరమైతే తగిన ఫారమ్ లు పూర్తి చేసిన తగిన ఆధారాలతో బిఎల్‌వోలకు అందజేయాలన్నారు.నూతనంగా 18 సంవత్సరాలు నిండిన వారు నూతన ఓటర్ల కోసం దరఖాస్తు చేసుకొవాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో బిఎల్‌వోలు నారాయణ, హసనయ్య,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు



**వింజమూరు,డిసెంబర్3,ప్రభాతవార్త** :బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో వింజమూరు పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తున్న భారీ చెట్లను ట్రాన్స్‌కో సిబ్బంది పంచాయతీ సిబ్బంది సహకారంతో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లను పూర్తిస్థాయిలో తొలగించారు. భారీగా ఏపుగా పెరిగిన చెట్టు వలన ప్రతి రోజు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండేదని ప్రస్తుతం తుఫాన్‌వలన చెట్టు వంగిపోవడంతో తీగలపై పడిపోయే ప్రమాదం ఉండడాన్ని గమనించిన ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి వారి అనుమతితో చెట్టును తొలగించారు. ఈచర్యల వలన విద్యుత్‌లైన్‌కుఎలాంటి అవరోధం కలుగకుండా ఉంటుందని ఎఇ తెలిపారు. పట్టణంలోని పలు చోట్ల ఉన్న విద్యుత్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు.

## పేద ప్రజల కోసమే అనేక పథకాలు



**మర్రిపాడు, డిసెంబర్3,ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనకల్పిస్తూ లబ్ధిదారులను గుర్తించడం కోసమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం మర్రిపాడు మండలం చుంచులూరు, పడమటి నాయుడుపల్లిపంచాయతీల్లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, వివిధ ప్రభుత్వ ఉద్యోగస్తులతోపాటు బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లిఖార్జునరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రనజలకు అవగాహన కల్పించడం కోసమే విఇకసిత్ భారత్ కార్యక్రామన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అంత్యోదయ లక్ష్యంగా పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూడడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.దేశవ్యాప్తంగా పేద ప్రజలకోసం ప్రధానమంత్రి ఆవాస్‌యోజనా , ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఇలా అనేక రకాల పథకాలను తీసుకువచ్చిందనానరు. ఈపథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో వ్శిఇత: భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే

**మర్రిపాడు,డిసెంబర్3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు లక్ష్మీరెడ్డి సారధ్యంలో మర్రిపాడు మండలం కృష్ణాపురంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. బూదవాడ పంచాయతీ సచివాలయ కన్వీనర్ ముట్టుకుంద సిద్దారెడ్డి సారధ్యంలో వాలంటీర్లు, గృహసారధులు కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార క్రమంలో మన రాష్ట్రానికి జగన్ ఎందుకు కాఆలలంటే రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ అన్ని రకాల పథకాలను ఇంటింటికి పంపిణీ చేసి పేదలందరికీ అమ్మఒడి, జగనన్న కాలనీ, చేయూత, చేనేతహస్తం, వాహన మిత్ర , విదేశీవిద్య, ఇబిసి నేస్తం, పావలావడ్డీ రుణాలు, ఇంటింటికి రేషన్‌బియ్యం, ఆసరా పెన్షన్లు, నాయిబ్రీహ్మణులకు , టైలర్లకు ఇలా ఎన్నో రకాల పథకాలన్నీ ప్రనజలకు వాలంటీర్ల ద్వారా పారదర్శకంగా డైరెక్ట్‌గా వాళ్ళ అకౌంట్‌లోకి బటన్ కొట్టే పేదలందరినీ అన్ని రకాలుగా అభివృద్ధిచేసి ఎస్సీ, ఎస్టీ , బిసి , మైనార్టీ, ఒబిసి ఇలా ఎన్నో వర్గాలకు చేయూతనందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలుపుతూ ఇండియాలో నెంబర్‌వన్ రాష్ట్రాన్ని తయారుచేసిన మన సిఎం జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలంటే మళ్ళీ మనం జగనన్నను సిఎంగా గెలిపించుకోవాలన్నారు. 2024లో జగన్‌ను సిఎం చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని సిద్దారెడ్డి కోరారు.


## సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్యాలపై చర్చలు తీసుకోవాలి

**కావలి, డిసెంబరు 3 ప్రభాతవార్త** నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం అని కూడా చూడకుండా కావలిలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు క్లాసులు నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.కావలిలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఆదివారం క్లాసులు నిర్వహిస్తుండటంతో ఎస్ఎఫ్ఐ కావలి కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. విద్యార్థులను బయటకు పంపించివేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ కారణంగా రెండు రోజుల పాటు హాలిడే ప్రకటించడం జరిగిందన్నారు. కానీ విద్యార్థులను బలవంతంగా స్కూళ్ళకు రప్పించి క్లాసులు నిర్వహించడం మంచిది కాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న స్కూల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు అజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ కావలి కార్యదర్శి సూర్య, వర్షిత్,సాయి, వినీల్‌కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపం ఉద్యమంలో టాటాసాల్ట్ కీలక పాత్ర

**నెలూ ్లరు,డిసెంబరు3 ప్రభాతవార్త-విద్య** చిన్నారుల్లో అయోడిన్ లోపం వలన కలిగే నష్టాలను నివారించేందుకు చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో టాటాసాల్ట్ కంపెనీ కీలక భూమిక పోషించిందని, ప్రస్తుతం దేశంలోని 100 రకాలకు పైగా ఉన్న సాల్ట్‌లతో తాము ఉత్పత్తిచేస్తున్న సాల్ట్ ఉత్తమంగా నిలిచిందని టాటాసాల్ట్ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో అయోడిన్ లోపాలైన గాయిటర్, క్రెటినిజం వంటి అనేక సమస్యలను నిర్మూలిచేందుకు తమ సంస్థ సొంత పరీక్షా కేంద్రాల్లో అనేక రకాలైన పరీక్షలను చేపట్టి అయోడిన్ ఉప్పును మార్కెట్‌లోకి ప్రవేవపెట్టడం జరిగిందన్నారు. దీంతో అనతి కాలంలోనే చిన్నారుల్లో అయోడిన్‌లోపాన్ని పూర్తిగా నిర్మూలించగలిగామన్నారు. తమ సంస్థ స్థాపించిన నాటినుండి నేటి వరకు నమ్మకమైన నాణ్యతా ప్రమానాలను త్రికరణ శుద్ధితో పాటిస్తున్నామని అందుకే దేశంలోనే తమ సాల్ట్ ప్రథమసా ్థనంలో నిలిచిందన్నారు. తమ అయోడిన్ ఉప్పును వినియోగించటం ద్వారా ఐక్యూ పెరుగుతుందని, ఫసాయి సూచించిన 15-30 పిపిఎం కంటే తక్కువ సాంద్రతతో తాము ప్రొడ్టెకును అందిస్తున్నామన్నారు. తమను ఇంతగా ఆదరించిన వినియోగదారులకు,దేశప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను సత్కరించిన గునుకుల



నెల్లూరు,డిసెంబరు3 ప్రభాతవార్త-విద్య జనసేన పార్టీ పిఏసీ కమిటి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ మంగళగిరిలోని పార్టీ ప్రధానకార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల నాదెండ్లను శాలువాలు కప్పి అరుదైన పుష్ప మొక్కలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాందెడ్ల జిల్లాలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేయ్యాల్సి కృషి తదితర అంశాలను వివరించారు. పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలను అందరిని కలుపుకుని చేయ్యాలని సూచించారు. జనసేన, తెలుగుదేశం ల ఉమ్మడి కార్యాచరణను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మరింత ఉదృతంగా పనిచేయ్యాలని కోరారు. గునుకుల మాట్లాడుతు తమ అధినేత పవన్‌కల్యాణ్, నాయకులు నాదెండ్ల మనోహర్, అజయ్ ల సూచలను పాటిస్తూ పార్టీ బలోపేతానికికృషిచేస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేఖ విధానానలు ప్రజల్లోకి తీసుకువెల్లేందుకు విసృతంగా కార్యక్రామలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 11వ గంధమహోత్సవ వేడుకలు



**మర్రిపాడు,డిసెంబర్3,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నందవరంలో శ్రీహజరత్ సయ్యద్‌షాసర్‌తాజ్ ఆలీషా ఖాదరి స్వామివారి 11 వ గంధమబహోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. అనంతరం దర్గా పీఠాధిపతి హజరత్ ఖాజా సయ్యద్‌షాసాని తురాబ్ అలీషాఖాదరి, గంధ కలశాన్ని స్వామివారి గృహం నుండి పకీర్ల డప్పుల జరూబుల నడుమ దర్గావద్దకు తీసుకువచ్చి స్వామి సమాధికి గంధాన్ని పూసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు గంధప్రసాదం పంచారు. అనంతరం దర్గా ఆధ్వర్యంలో అన్నదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయంపై కావలిలో బిజెపి శ్రేణులు సంబరాలు



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** రాజస్థాన్, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో బిజెపి పార్టీ విజయం సాధించడంపై ఆదివారం ఆ పార్టీ శ్రేణులు కావలి ట్రంక్‌రోడ్డులోని శివాజీసెంటర్‌లో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం, ధర్మం కోసం, సిద్ధాంతానికి కట్టుబడి పేద ప్రజలను ఆదుకునేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఈ ఫలితాలు మోడీ పాలనకు నిదర్శనాలన్నారు. తెలంగాణాలో 8 స్థానాలు దక్కించుకుని 25 శాతం బలాన్ని చేరుకున్నామన్నారు. అంతే కాకుండా మిజోరంలో కూడా ఖచ్చితంగా అధికారం దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు. మంచి పరిపాలనాధ్యక్షులు నరేంద్ర మోడీ పాలనపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారన్నారు. ఆయన పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి, బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బిజెపి నాయకులు పరుసు వెంకటేశ్వర్లు,సోమ శేనయ్య, మందా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** విజయవాడలోని డిజిపి క్యాంప్ ఆఫీస్‌లో డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాధ్‌రెడ్డిని కావలి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని, పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఆయనతో వంటేరు కొం తసేపు ముచ్చటించారు.

## దివ్యాంగులకు అండగా నిలవాలి



**కావలి రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త** దివ్యాంగ సోదరులకు అండగా నిలవాలని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి పాతవూరు లక్ష్మి ఫిజియో థెరిపి సెంటర్‌లోని సక్షం దివ్యాంగ సేవా కేంద్రంలో ఆదివారం ప్రపంచ దివ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, సక్షం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ మంగళగిరి వేణుగోపాల్‌రావు, చెనికల భాస్కర్, నాగమణి, కుట్టుబోయిన వెంగలరావు, నరసింహ, శ్రీనివాసులు, వెంకటస్వామి,కృష్ణ, అమరావతి, ఈశ్వరమ్మ, మారుతీకుమార్, ఈశ్వరి, టి.సుబ్బారావు, కోటేశ్వరరావు,టి.శివ, యు.మాల్యాద్రి, యం.కరుణకుమార్, జి.కళ్యాణ్, యు.పొట్టెయ్య, ఎ.మరియమ్మ, డి.శివ,షేక్ నూర్‌బాష, కరీంబాష, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్

**ఉదయగిరి,డిసెంబర్3,ప్రభాతవార్త**



ఉదయగిరి మండలంలోని గండిపాలెం, చౌడేపల్లి,కొండారెడ్డిపల్లెను ఉదయగిరి మండల తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి ఆర్వో ప్రేమ్‌కుమార్‌తో కలిసి డిఎల్ఓల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా చనిపోయిన వారి ఓట్లు తొలగించడం,కొత్త ఓట్లు చేర్చడం లాంటి కార్యక్రమాలను చేర్చడం డిఎల్ఓలు 100%శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ప్రజలు ఎవరైనా కొత్తగా ఓట్లు చేర్పించుకోదలచినట్లయితే స్థానిక బిఎల్ఓలన గానీ,విఆర్వోలను గానీ సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సంగీతంతో సర్వరోగాలు నయం- శ్రీరామరాజు



**నెల్లూరు టౌన్, డిసెంబర్3 ,ప్రభాతవార్త** సంగీతంతో సర్వ రోగాలు నయం చేయవచ్చునని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రధాత సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ, కృష్ణ కల్చరల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని టౌన్ హాల్ నందు పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా డాన్స్ ఫెస్టివల్ అండ్ సంగీత విభావరి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటపాటల్లో చురుగ్గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మురళీమోహన్‌రాజు వ్యవహారించారు. అనంతరం నెల్లూరుకు చెందిన ఏ1 డాన్స్ అధినేత సీహెచ్ లోకేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.జయప్రకాష్, అందే శ్రీనివాసులు, చీదరాల చెన్నయ్య, ఏకే రాయలు, షేక్ షబ్బీర్, డాక్టర్ కే.పెంచల రెడ్డి, బి.కృష్ణ, రాళ్లపల్లి సాయి కృష్ణ, పి.పవన్, రాజ్యలక్ష్మీ, ముత్యాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.